**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 363 | బుధవారం, మార్చి 27, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2


## లిక్కర్ స్కాంలో తీహార్ జైలుకు కల్వకుంట్ల కవిత

న్యూఢిల్లీ, : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మంగళవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు 15 జ్యూడీషియల్ రిమాండ్ విధించింది ట్రయల్ కోర్టు. ఏప్రిల్ 9 వరకు జ్యూడీషియర్ రిమాండ్ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు అధికారులు తరలించనున్నారు. లిక్కర్ స్కాం కేసులో కస్టడీ ముగియడంతో ఈడీ ఇవాళ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టారు. ఈడీ జ్యూడీషియల్ కస్టడీ కోరగా.. అదే సమయంలో కవిత వేసిన బెయిల్ పిటిషన్‌పైనా వాదనలు జరిగాయి. అయితే.. ఈడీ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు ఆమెకు జ్యూడీషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం.. ఏప్రిల్ 9వ తేదీ దాకా కవితకు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. అలాగే.. కవిత బెయిల్ పిటిషన్‌పై మరోసారి వాదనలు వినాల్సి ఉందని చెబుతూ.. ఏప్రిల్ 1వ తేదీకి ఆ మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా వేసింది.



**బెయిల్‌పై వాదనల సందర్భంగా..**

తన పిల్లలకు పరీక్షలు ఉన్నాయని.. మధ్యంతర బెయిల్ అయినా మంజూరు చేయాలని కవిత బెయిల్ పిటిషన్ ద్వారా అభ్యర్థించారు. అయితే.. కేసు దర్యాప్తు పురోగతి లో ఉందని, పలువురు నిందితులను ఇంకా ప్రశ్నిస్తున్నట్లుగా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హుస్సేన్. ఇక విచారణ సందర్భంగా.. కోర్టు ప్రాంగణంలో కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగానే తనపై కేసు పెట్టారని అన్నారామె. అదే సమయంలో ఆమె తన భర్త అనిల్, బంధువులను కలిసి మాట్లాడేందుకు ఈడీ అనుమతించింది.

**కవిత మేనల్లుడి అరెస్ట్‌కు రంగం సిద్ధం?**

మరోవైపు ఇవాళ లిక్కర్ స్కాం కేసులో ఇంకో కీలక పరిణామం చోటు చేసుకుంది. కవిత మేనల్లుడు మేకా శరణ్‌ను ఈడీ విచారణ చేపట్టింది. లిక్కర్ స్కాం కేసులో అక్రమ సొమ్ము బదిలీలో శరణ్ కీలక పాత్ర పోషించారని ఈడీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో.. శరణ్‌ను కూడా అరెస్ట్ చేస్తారనే ప్రచారం నడుస్తోంది.

## రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు లేరు... వెంట్రుక కూడా పీకలేవ్: కేటీఆర్

### కిషన్ రెడ్డి కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారని ఎద్దేవా

### కుర్‌కురేలు పంచడం, లిఫ్టులు ప్రారంభించడం తప్ప కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శ

### లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమని వ్యాఖ్య



"రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరు... వెంట్రుక కూడా పీకలేవ్" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సికింద్రాబాద్ లోక్ సభ పరిధి ముఖ్య నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... ఈ అయిదేళ్ల కాలంలో కిషన్ రెడ్డి ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదని... కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి కాలేరు వెంకటేశ్‌ను ప్రజలు గెలిపించారన్నారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయిన కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచి.. కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారన్నారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి చేసిన గొప్ప పనులు మూడంటే మూడు చేశారని విమర్శించారు. కరోనా వస్తే చాలామంది అన్నదానాలు చేశారని, అంబులెన్స్ లు ఇచ్చారనీ, కిషన్ రెడ్డి మాత్రం కుర్‌కురేలు పంచారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, కిషన్ రెడ్డి సీతాఫల్‌మండి రైల్వే స్టేషన్‌లో రెండు లిఫ్టులు ప్రారంభించారని, నాంపల్లిలో సింటెక్స్ ట్యాంకులు ప్రారంభించారని ఎద్దేవా చేశారు. మూసీకి వరద వస్తే కిషన్ రెడ్డి రూపాయి తేలేదని విమర్శించారు. కనీసం అంబర్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి పూర్తి కాలేదన్నారు. రేవంత్ రెడ్డి ఇటీవల బైరామల్‌గూడలో ప్రారంభించిన ఫ్లైఓవర్ మనం కట్టించిందే అని చెప్పారు. కిషన్ రెడ్డికి ఓటేయాలని ఎవరైనా చెబితే అంబర్‌పేట ఫ్లైఓవర్ చూసి రమ్మనాలని సూచించారు. కిషన్ రెడ్డి ఇష్టంవచ్చినట్లు నోరు పారేసుకోవద్దని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఏవైనా ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ పదేళ్లు దేశానికి మోదీ ఏం చేశారని చెప్పడానికి కిషన్ రెడ్డి వద్ద ఏమీ లేదన్నారు.

**బీజేపీలోకి జంప్ అవడం ఖాయం..**

రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరు.. వెంట్రుక కూడా పీకలేవని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి తన ముఠాతో బీజేపీలోకి జంప్ అవడం ఖాయమని... ఇది రాసిపెట్టుకోవచ్చునని చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి 40 లోక్ సభ స్థానాలు దాటే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. తాను మాట్లాడే ప్రతి మాటకు రేవంత్ రెడ్డి స్పందిస్తుంటాడని... కానీ బీజేపీలోకి వెళతావనే తన ఆరోపణకు మాత్రం స్పందించడం లేదన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని విమర్శించారు. రైతుబంధు ఇవ్వడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంటూ లీక్‌లు ఇస్తున్నాడు... ఏదైనా జరిగితే విచారణ చెయ్... తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకో... ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికలకు డబ్బుల కోసం రైస్ మిల్లర్లను, బిల్డర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అందరినీ బెదిరిస్తూ ఢిల్లీకి రూ.2,500 కోట్లు జమ చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

## తాగునీటి సమస్య లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్: తెలంగాణ సీఎస్ శాంతికుమారి

తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటికే 'సమ్మర్ యాక్షన్ ప్లాన్'ను రూపొందించామని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలోని మూడు ప్రధాన రిజర్వాయర్లలో సరిపడా నీటి లభ్యత ఉందన్నారు. ప్రస్తుత వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవని... ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇప్పటికే బోరు బావుల ఫ్లషింగ్, పైపుల మరమ్మతులు పూర్తయినట్లు వెల్లడించారు. నిర్వహణపరమైన లోపాలను ఎప్పటికప్పుడు వెంటనే సవరించి నీటి సరఫరాకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతీరోజు గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాపై సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, నోడల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని సూచించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మంజూరైన పనులన్నీ సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా ఆపరేషన్, మెయింటెనెన్స్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇతర రాష్ట్రాలలోని తాగునీటి సమస్యను తెలంగాణకు కూడా అన్వయిస్తూ ఆందోళనకరమైన కథనాలు వస్తున్నాయని... కానీ రాష్ట్రంలో ఈసారి లోటు వర్షపాతం ఉన్నా, ప్రధాన జలాశయాలు, ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, నాగార్జున సాగర్‌తో గత సంవత్సరం మాదిరిగానే నీటి మట్టాలు ఉన్నందున ఆందోళన అవసరం లేదన్నారు. అయినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో నిర్వహణపరంగా ఉన్న లోపాలను పరిష్కరించినట్లు చెప్పారు. నీటి సమస్యలపై వివిధ మాధ్యమాల ద్వారా వచ్చే వార్తలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ రెండో వారం అనంతరం రిజర్వాయర్ల నుండి ఎమర్జెన్సీ పంపింగ్‌ను చేపడతామన్నారు. హైదరాబాద్ నగరంలోనూ సరిపడా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. కమర్షియల్ అవసరాల కోసం డిమాండ్ ఎక్కువగా ఉన్నట్లు తెలిసిందన్నారు.



## ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది? రాహుల్

ఉద్యోగాల రూప కల్పన విషయంలో బీజేపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ యువత ఇదే విషయంపై తమని ప్రశ్నిస్తోందని అన్నారు. ఎన్నికల ముందు యువతకు చేసిన వాగ్ధానం 'యువ న్యాయ్' ద్వారా ఉపాధి విప్లవానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందని ఆయన హామీ ఇచ్చారు. 'ప్రధాని మోదీ జీ యువతకు ఉపాధి కోసం మీ వద్ద ఏదైనా ప్రణాళికలు ఉన్నాయా? అనే ప్రశ్న ప్రతి యువతీ యువకుల్లో ఉంది. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అబద్ధం ఎందుకు చెప్పారు' అని ప్రశ్నించారు. 'యువ న్యాయ్ ఆధ్వర్యంలో ఉపాధి విప్లవం చేపట్టాలని కాంగ్రెస్ సంకల్పించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం, చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 'పెహ్లీ నౌక్రి పక్కీ' పథకాన్ని అమలు చేయడం ద్వారా పేపర్ లీకేజీలు కాకుండా చూస్తామని రాహుల్ గాంధీ ఎక్స్.కామ్‌లో పోస్ట్ చేశారు.



## వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు.. పార్టీలోకి ఆహ్వానించిన సీఎం జగన్

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. ఇతర పార్టీల నుంచి రోజురోజుకు వైఎస్సార్‌సీపీలోకి వలసలు పెరుగుతున్నాయి. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వివిధ జిల్లాలకు చెందిన నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజంపేట టీడీపీ ఇంచార్జి గంటా నరహరి మంగళశారం సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గంటాకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు వైఎస్? జగన్. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైఎస్ఆర్‌సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్యకు కూడా పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు విజయవాడకు చెందిన పలువురు టీడీపీ మాజీ కార్పొరేటర్లు, జనసేన నాయకులు సైతం నేడు వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం జగన్ సమక్షంలో గండూరి మహేష్, నందెపు జగదీష్ (మాజీ కార్పొరేటర్లు), కొక్కిలిగడ్డ దేవమణి (మాజీ కోఆప్షన్ మెంబర్), కోసూరు సుబ్రహ్మణ్యం (మణి) టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ, గోరంట్ల శ్రీనివాసరావు, మాజీ డివిజన్ అధ్యక్షులు, బత్తిన రాము (జనసేన విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంఛార్జి) వైఎస్సార్‌సీపీలో కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, విజయవాడ ఈస్ట్ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్, పార్టీ నేతలు పాల్గొన్నారు. అదే విధంగా విశాఖపట్నంకు చెందిన పలువురు సీనియర్ నాయకులు సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జి.వి.రవిరాజు (సీనియర్ నాయకులు), బొగ్గు శ్రీనివాస్, బొడ్డేటి అనురాధలకు (జనసేన నాయకులు) పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు సీఎం వైఎస్ జగన్. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ. సుబ్బారెడ్డి, గాజువాక వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ నార్త్ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే. రాజు పాల్గొన్నారు.



## టీడీపీ సీనియర్ నేతలకు కీలక పదవులు అప్పగించిన చంద్రబాబు

### ఏపీలో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కేఎస్ జవహర్ నియామకం

### రెడ్డి సుబ్రహ్మణ్యంకు పొలిట్ బ్యూరోలో చోటు

ఎన్నికల ముంగిట, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీలో సీనియర్ నేతలకు కీలక పదవులు అప్పగించారు. రెడ్డి సుబ్రహ్మణ్యంను పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమించారు. కేఎస్ జవహర్ ను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. గండి బాబ్జీకి విశాఖ లోక్ సభ నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. హిందూపురం లోక్ సభ నియోజకవర్గం అధ్యక్షుడిగా బీవీ వెంకటరాముడ్ని నియమించారు. ఇక, టీడీపీ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శులుగా సీఎం సురేశ్, మన్నే సుబ్బారెడ్డి, కొవ్వలి యతిరాజా, రామ్మోహన్ నాయుడు, ముదునూరి మురళీకృష్ణంరాజు, వాసు రెడ్డి ఏసుదాసులను నియమించారు.





## ఆర్ఎంపీ , పిఎంపీ రాష్ట్ర అధ్యక్షులు సమ్మయ్య కి ఘన సన్మానం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 26: ఆర్ఎంపీ, పిఎంపీలు రాష్ట్ర అధ్యక్షుడు కూచన సమ్మయ్య హుజురాబాద్ వచ్చిన సందర్భంగా ఆర్.ఎం.పి పి.ఎం.పి మండల అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అధ్యక్షున్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గత 30 నుంచి 40 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు 24 గంటలు వైద్యం అందిస్తూ సేవ చేస్తున్న గొప్ప మానవతా వాదులని రాష్ట్ర ఆర్ ఎంపీ, పి ఎంపీ ల అధ్యక్షులు కూచన సమ్మయ్య అన్నారు. అందరూ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవలన్నారు. అందరికి ఐడి కార్డులు అందజేయనున్నామని తెలిపారు. త్వరలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించను న్నామన్నారు. దీనికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథి గా రానున్నట్లు తెలిపారు. ఆర్ ఎమ్ పి, పి ఎమ్ పి లు డాక్టర్ అని సంభోదించుకోవద్దన్నారు. బోర్డులు, క్లినిక్ లు ఏర్పాటు చేయద్దన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు.. పేషెంట్ లని ప్రభుత్వ హాస్పిటల్ కి మాత్రమే రిఫర్ చేయాలని సూచించారు. క్వాలిఫైడ్ వైద్యులను గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ సొల్లు మహేందర్, సంఘం నాయకులు మాధవ రెడ్డి, కూచన తిరుపతి, శ్రీనివాస్, సదానందం, దేవేందర్, మహేష్, రమేష్, భాస్కర్, నాగరాజు ప్రభాకర్, రాజు, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## జమదగ్ని మహాముని రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి హఫీజ్ పేట్ డివిజన్ మార్చ్ 26 జనసముద్రం న్యూస్హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లో గల జమదగ్ని మహాముని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో జరిగిన జమదగ్ని మహాముని రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ , హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాల హరీష్ రావు, హెూప్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండా విజయ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, మనోహర్ గౌడ్, వేణు , తిరుమలేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లి పిఎసిఎస్ నూతన వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబుని అభినందించిన ఎంపీటీసీ లక్ష్మయ్య

కామేపల్లి పిఎసిఎస్ నూతన వైస్ చైర్మన్ గా ఎన్నుకోబడిన కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాంబాబును తాళ్ల గూడెం ఎంపీటీసీ లక్ష్మయ్యవారి స్వగృహంలో శాలువాతో మరియు పుష్పగుచ్చముతో సత్కరించి అభినందించారు. ఇటీవల కామేపల్లి పిఎస్ఎస్ చైర్మన్ తీర్థాల చిదంబరావు మరియు వైస్ చైర్మన్ కాట్రాల రోశయ్య పై 11 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వలన వారిరువురిని తొలగించడం జరిగింది. ఈ నేపథ్యంలో తిరిగి వైస్ చైర్మన్ గా మరియు తాత్కాలిక చైర్మన్ గా గుజ్జర్లపూడి రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా నల్లమోతు లక్ష్మయ్య మాట్లాడుతూ రైతులకు నిష్పక్షపాతంగా, రాజకీయ పక్షపాతం లేకుండా పారదర్శకతతో సేవలు చేయాలని, సూచించారు. దీనికి ఎంపీటీసీగా గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తాళ్ల గూడెం కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు




## దాసిరెడ్డిగూడెంలో సాంబశివుని 13వ వర్ధంతి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో మాజీ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ పోలిట్ బ్యూరో సభ్యుడు సాంబశివుడు 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు స్వర్ణలత నారి ఐలయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అడవిని వదిలి ప్రజా జీవితంలోకి రావడం జరిగిందని ప్రజలకు సేవ చేసే క్రమంలో ఓర్వలేక కొందరు సాంబశివుడిని హత్య చేశారన్నారు. వారి ఆశయ సాధన కోసం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకటరెడ్డి మమతారెడ్డి పాల్గొన్నారు.

# కేంద్రంలో మూడోసారి వచ్చేది బిజెపి ప్రభుత్వమే

### మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి







జనసముద్రంన్యూస్:లక్షట్టిపెట్:మార్చి 26:కేంద్రంలో మూడోసారి వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని ముచ్చటగా మూడవసారి కూడా నరేంద్ర మోడీ యే ప్రధాని అని మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మంగళవారం పట్టణంలోని బస్ స్టాండ్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ గారితో కలిసి బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రతి షాప్ కు వెళ్లి వ్యాపారుస్తులను మరియు ప్రజలను కలిసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి పెద్దపల్లి పార్లమెంట్ స్థానం లో బీజేపీ పార్టీని గెలిపించి పార్లమెంట్ కు బీజేపీ అభ్యర్థిని పంపాలని కోరారు. కేంద్రంలో మూడోసారి వచ్చేది నరేంద్ర మోదీ గారి ప్రభుత్వమే అని దేశ ప్రజలు మోదీ గారిని మరొకసారి ప్రధాన మంత్రిని చేయడానికి సిద్దంగా ఉన్నారని కాబట్టి పెద్దపల్లి పార్లమెంట్ లో కూడా బీజేపీ అభ్యర్దిని గెలిపించి పార్లమెంట్ కు పంపాలని రఘునాథ్ గారు కోరారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, రఘునాథ్ వెరబెల్లి,లక్షట్టిపెట్ పట్టణ అధ్యక్షులు హరిగోపాల్ రావు,పట్టణ బిజెపి మండల అధ్యక్షులు బొప్పు కిషన్ ,దండేపెల్లి బిజెపి మండల బిజెపి అధ్యక్షులు గోపతి రాజన్న,బిజెపి నాయకులు జగన్మోహన్ రెడ్డి,నరేష్ జైన్, రమేష్ జైన్, తమ్మినేని వాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన చేవెళ్ల పార్లమెంట్ ఆత్మీయ సమ్మేళనంలో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి,స్పీకర్ గడ్డం ప్రసాద్ మరియు**

**ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఎమ్మెల్యేలు,ఇన్చార్జిలు మరియు**

**చైర్మన్లతో కలిసి పాల్గొని చేవెళ్ల**

**పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని సందేశం ఇచ్చారు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**





శేరిలింగంపల్లి నియోజకవర్గం మార్చ్ 26 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు 7.25 లక్షల పైచిలుకు ఓటర్లతో చేవెళ్లలోనే కాకా తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గంగా ఉండగా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి పార్లమెంట్ ఎన్నికలకు చేవెళ్ల ఇంచార్జిగా వ్యవహరించడం వారి నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజవర్గం నుంచి భారీ మెజారిటి అందించాలని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే ప్రచారం లో భాగంగా వారు ఇచ్చిన మాటనిలుపుకుంటూ అంగవైకల్యం కలిగిన మహిళకు ఉద్యోగం కల్పించడం వారి దయ హృదయాన్ని నిదర్శనం అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గారంటీలను అమలుపర్చడం,60 రోజులలోపే మరో రెండు గారంటీలను అమలు రూపం దాల్చడం వారి పాలనా దక్షతను చాటుతుందని కొనియాడారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 100 రోజుల పనితీరుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ భారీ ఎత్తున కాలనీలు,బస్తిల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు వారి చేరికలతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని,ఈ సారి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టడం కాయం అని తెలిపారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ లోక్సభ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గురించి మాట్లాడుతూ గతంలో రంజిత్ రెడ్డి తో కలిసి పని చేసిన అనుభవం తనకు ఉన్నదని,ఆయన మృదుస్వభావిగా,ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తిగా చేవెళ్లలో అందరికి సుపరిచితుడని,ఆలాంటి వ్యక్తిని మనకు లోకసభ అభ్యర్థిగా అందించిన సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ కి,రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ అధిష్ఠానం నమ్మకాన్ని నిలుపుకునేలా చేవెళ్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు రంజిత్ రెడ్డి కి భారీ మెజారిటీ అందించేలా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి తరుపున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చేవెళ్ల లో భారీ మెజారిటీ అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని,ప్రతి నాయకుడు,కార్యకర్త పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయడానికి పట్టుదలతో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం కాయం అని తెలిపారు,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చేవెళ్ల పార్లమెంట్ గెలిచి బహుమతిగా ఇస్తాం అని ఆశాభావం వ్యక్తం చేసారు జగదీశ్వర్ గౌడ్.



## అర్చకుల పై దాడులు చేస్తున్న సంఘ వ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు తీసుకోండి

### గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్

జన సముద్రం మార్చి 26 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.కాకినాడ శివాలయంలో పనిచేసే అర్చకులు సాయి శర్మ, విజయ్ కుమార్ శర్మల పై హెూలీ పౌర్ణమి నాడు గర్భగుడి లో చేసిన భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల.రవికుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి బి. రామాచార్యులు తెలియజేశారు.కాకినాడ శివాలయంలో అర్చకులను కాళ్ళతోఎగిరి తన్ని భౌతిక దాడి చేసిన వైసిపి లీడర్ సిరియాల. చంద్రశేఖర్ పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేసే జైలుకు పంపాలని , నిందితుడికి మద్దత్తు ఇస్తున్న ఆలయ ఈఓ,కాకినాడ డిసి లపై చర్యలు తీసుకునే వరకు అర్చక,పురోహిత,బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిరసనలు జరుగుతాయని బ్రాహ్మణ సంఘ నేతలు తెలిపారు .సర్వేజనా సుఖినోభవంతు అని కోరుతూ మానవ కళ్యాణం కోసం దైవ సేవలో పాల్గొంటున్న అర్చకులపై ఉభయ తెలుగు రాష్ట్రాలలో తరచుగా దాడులు జరుగుతున్నాయని ఈ విషయంలో ప్రభుత్వాలు వెంటనే స్పందించి దాడులు చేస్తున్న సంఘ వ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కమిటీ వారు డిమాండ్ చేశారు. తమపై గాడి జరిగిందని దేవాలయ అధికారికి అర్చకులు తెలియజేసినప్పటికీ తగువిధంగా స్పందించని ఆలయ ఈవో పై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ శర్మ డిమాండ్ చేశారు.





## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు తగ్గుతున్న జనసంచారం

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 26 మార్చి

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోగల ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతల మూలంగా జమ్మికుంట గాంధీ చౌరస్తా, మరియు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి జనసంచారం లేకుండా పూర్తిగా బోసిపోయింది. మండే ఎండల దృష్ట్యా గృహిణులు ఉదయం వేళ లేదా సాయంత్రం వేళ మార్కెట్ కు వెళ్లాలని డాక్టర్లు సూచిస్తున్నారు. అత్యవసరం ఉంటేనే తప్ప బయటకు రావద్దని తెలుపుతున్నారు. మండే ఎండలకు తగిన విధంగా నూలు దుస్తులు ధరించాలి. వీలైతే తెల్లని గొడుగులు ఉపయోగించాలి. ఆరోగ్యంగా ఉంటేనే తప్ప బయటకు రావొద్దని, ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు కాస్త ఉప్పునీటి సోడా, వాటర్ మిలన్, ఫ్రూట్స్ తగినంత మోతాదులో తీసుకోవాల్సిందిగా డాక్టర్లు సూచనలు చేస్తున్నారు.



## శ్రీ కోట మైసమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు

కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 26 ఖమ్మంజిల్లాకామేపల్లిమండలం కొత్త లింగాల గ్రామం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం. సదరు దేవాలయం యొక్క హుండీలను శ్రీమతి. ఆర్. సమత పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము గారి పర్యవేక్షణ లో తేది 26/03/2024 న నిర్వహణ అధికారి శ్రీనల్లమోతు శేషయ్యగారు, సమక్షంలో విప్పుట జరిగినది. సదరు హుండీలను విప్పగా రూ: 34655/- ముప్పై నాలుగు వేల ఆరువందల యాబై యైదు రూపాయలు మాత్రమే వచ్చినవిఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ బడాటి వర ప్రసాద్, బాచిమంచి. పుల్లయ్య శర్మఅర్చకులు , సిబ్బంది, భక్తులు రామిరెడ్డి జగదీశ్ రెడ్డి గారు, జి.నర్సిరెడ్డి గారు, తోటకురి. శ్రీనివాసరావు , ఈ . శ్రీనివాసరావు , భావ్ సింగ్, జి.చైతన్య తదితరులు పాల్గొన్నారు

## రొంటాల సుమన్ జన్మదిన వేడుక

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 26: ప్రముఖ అంబేద్కర్ వాది, మాదిగ మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్ జన్మదిన వేడుక ఎంఐఎఫ్ సభ్యులు, అంబేద్కర్ వాదులు, స్నేహితుల మధ్య హుజురాబాద్ లో మంగళ వారం ఘనంగా జరిగింది. బర్త్ డే కేక్ కట్ చేసి సుమన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఎల్లవేళలా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని పెద్దలు ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో ఎమ్ఐఫ్ గౌరవ అధ్యక్షుడు వేల్పుల రత్నం ,అధ్యక్షుడు ఆదేపు సురేందర్, ప్రచార కార్యదర్శి డాక్టర్ తడికమళ్ళ శేఖర్, కోశాధికారి మట్టెడ ప్రకాష్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్ , చంద్రగిరి మల్లేశం, నాగుల బిక్షపతి , బత్తుల రాజలింగం, తునికి సమ్మయ్య , గడిపె సహొదర్,ఎర్ర రాజు, వేల్పుల స్వామి, కండె తిరుపతి, బొడ్డు ఐలయ్య, రామగిరి రాజయ్య , గాజుల సంపత్ , ఆకునూరి అచ్యుత్ , సిరికొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు



## తుర్కపల్లి వైన్ షాప్ చోరి దొంగలు అరెస్ట్:డీసీపీ రాజేష్ చంద్ర

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ తుర్కపల్లి మండల కేంద్రంలోని వైన్ షాప్ చోరిలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీసీపీ రాజేష్ చంద్ర తెలిపారు.భువనగిరి డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించారు. నిందితుల నుండి 2 లక్షల 4వేల నగదుతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.



## ప్రజాపాలన 100 ప్రశ్నలు కార్యక్రమం నిర్వహించిన:ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బైపాస్ లోని న్యూ దీప్తి హొటల్ లో ప్రజాపాలన 100 ప్రశ్నలు అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.వందరోజుల పాలనపై అభివృద్ధిపై మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమం చేపట్టింది బీర్ల అయిలయ్యనేనన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడెం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలి

### ఎమ్మార్వో రాఘవేంద్రరావు.




జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:మార్చి 26:మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో తగిన వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో రాఘవేంద్రరావు అన్నారు.మంగళవారం మండల పరిషత్ మీటింగ్ హాల్ లో మండల స్థాయి ఎన్నికల సమావేశం లో తహశీల్దార్ రాఘవేంద్రరావు అధ్యక్షతన 5 గురు సెక్టోరల్ అధికారులకు మండల పరిషత్ అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట తహశీల్దార్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ......పార్లమెంట్ ఎన్నికలలో తీసుకోవలసిన జాగ్రత్తలు విధుల గురించి వివరించారు. ఇప్పటికే ప్రచురించిన వోటర్ లిస్టు లను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరి పేర్లు అయిన నమోదు కాకపోయిఉంటే వెంటనే నమోదు చేయాలని అన్నారు. వేసవి ఎండలు బాగా ఉండటం వల్ల ఎన్నికల రోజున ఓటర్ల అందరికీ నీడ కొరకు టెంట్ వేయలని అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పోలింగ్ బూత్ లో మంచి నీటి సదుపాయం కల్పించి ప్రతి పోలింగ్ బూతు వద్ద మెడికల్ టీమ్ ఉంటుందని ఎవరికైన ఇబ్బంది ఉంటే వెంటనే వారిని సంప్రదించాలని అన్నారు.బి ఎల్ ఓ లు అందరూ కూడా ఎల్లప్పుడూ అందుబాటు లో ఉండి అధికారులందరికీ సహకరించాలని ఆదేశించారు. అనంతరంమండల అభివృద్ధి అధికారి సరోజ మాట్లాడుతూ....... అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంచి నీటి వసతి,నీడ కొరకు టెంట్ లను ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. బి ఎల్ ఓలు అందరు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి బూత్ వద్ద కావలసిన సామానులు అన్ని అందజేస్తామని లిస్టు వ్రాసి ఇవ్వమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ ఎంపీడీవో మధుసూదన్, ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్మెస్ ఎన్ చైతన్య, మాణిక్ రావు, ఏ ఈ గౌతమ్, ఎఫ్ ఎస్ టి అధికారి కెవిఎస్ రామ్మోహన్, డిటి సతీష్ కుమార్, సూపర్వైజర్లు సమ్మక్క, నవీత్, జీవన్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 13వ వర్ధంతి వేడుకలు

### తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్




జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ26 దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 13 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ ఆయన విగ్రహానికి పూలమాలవేసి సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టు వాదిగా, స్వాతంత్ర సమరయోధులు, ఎంపీగా గీతా పని వారి సంఘాన్ని ఏర్పాటు చేసి గల్లీ నుంచి ఢిల్లీ వరకు గౌడన్నల యొక్క కల్లు వృత్తిదారుల సమస్యలపై పోరాటం చేసి సమస్యలను సాధించినటువంటి గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజనలు అందరూ ఏకమై ఉద్యమించి తమ సమస్యలు సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చలమల విజయ గౌడ్, పల్చ కాటన్ గౌడ్ ,జూలూరి రేణు గౌడ్, పల్చ లాలయ్య గౌడ్, పల్చ వీరయ్య గౌడ్, జూలూరు ఆంజనేయులు గౌడ్, కుంభం బాలచందర్ గౌడ్, పల్చ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మదర్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో

### మహిళలకు కుట్టు మిషన్ సర్టిఫికెట్లు అందజేత



జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 26 నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని సునంద ఫంక్షన్ హాల్ లో మహిళల మదర్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి ఆమె మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో సొసైటీ శిక్షణ పొందిన 1,000 మంది మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేసి ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.కార్యక్రమ నిర్వాహకులు మదర్ ఎడ్యుకేషనల్ రూరల్ అధ్యక్షత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది బొజ్జ సంధ్య రెడ్డి గారు చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండలం నక్క సునంద ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగిందిజెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య వైస్ ఎంపీపీ రజిని వెంకన్న గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు గజ్జల శివారెడ్డి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య గౌడ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మండల ఎస్కే అస్రాభి చాంద్ పాషా కలకొండ దుర్గయ్య ఏరెడ్ల నారాయణరెడ్డి పోగుల దివ్య మాజీ సర్పంచ్ శైలజశ్యామ్ సుందర్ మాజీ సర్పంచ్ తౌరియా మాజీ సర్పంచ్ కోరే యాదయ్య దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి ఎదుల రాములు గాదపాక రమేష్ సుదర్శన చారి గాదపక రాజు పూల యాదగిరి కోరె శివ ఫౌండేషన్ నాంపల్లి మండల కోఆర్డినేటర్ బుష్పాక అరుణ నాంపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు వెళ్లి టైలరింగ్ మిషన్ శిక్షణ నేర్చుకున్నటువంటి వారికి సర్టిఫికెట్లు ముఖ్య అతిధి గౌరవ శ్రీమతి అండ్ శ్రీ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి గారి చేతుల మీద నాంపల్లి మండలంలోని శిక్షణ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఇందులో సుమారుగా 1500 మంది మహిళలు నక్క సునంద ఫంక్షన్ హాలులో తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు

# దేవరకొండ మున్సిపాలిటీ వార్డులలో నీటి సమస్యలు పరిష్కరించాలి

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:26దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కొంతమంది సభ్యులు వివిధ వార్డులలో ఉన్నటువంటి నీటి సమస్యలు బీసీ సంక్షేమ సంఘం దృష్టికి రాగా బీసీ సంక్షేమ సంఘం ఒక నిర్ణయాన్ని తీసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులలో మున్సిపాలిటీ సరఫరా చేసే నీటి సరఫరా ఐదు రోజులు ఒకసారి, వారానికి ఒకసారి రావడం వలన ఇంటిలో ఉన్నటువంటి బోర్లు ఎండాకాలం రావడం వల్ల బోర్లలో నీళ్ళు లేకుండా కనీస అవసరాలు వాడుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే ఇట్టి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ గ్రహించి నివేదిక తెప్పించుకొని ఏ వార్డులలో రోజువారి నీటి సరఫరా సక్రమంగా లేక ఆగిపోయిందో వాటిని వెంటనే గుర్తించి నీటిని సరఫరా చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్, యాదవ సంఘం నాయకులు గెలమొని యాదయ్య,బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ జిల్లా నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు,బీసీ మైనార్టీ సంఘం అధ్యక్షులుఎండి అబ్దుల్ కలాం, కోప్పెర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం 600 రూపాయలు చెల్లించాలి

మార్చ్26 జనసముద్రం న్యూస్:ఈరోజు హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలను కలిసిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప ఈ సందర్భంగా అంబాల స్వరూప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కొద్ది గొప్పగా ఉపాధి,దొరుకుతుందంటే అది ప్రజా పోరాటాలతో పాటు, పార్లమెంటులో వామపక్షాల కృషి వల్ల వచ్చిన పథకమే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్లనే అని తెలిపారు ఎంతో చేదోడు వాదాడుగా నిరుపేదలకు పని కల్పిస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా వేసవికాలంలో ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటున్నటువంటి ఈ పథకాన్ని ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం తీవ్రమైన కుట్రలు పన్నుతున్నదని, కూలీలకు జీవనాధారంగా ఉన్నా ఈ పథకానికి కేంద్ర బిజెపి ప్రభుత్వమును బడ్జెట్ తగ్గించారు అని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారు అని తెలిపారు ఒక కుటుంబానికి వందరోజుల పని కాకుండా కుటుంబంలో ఉండే ప్రతి వ్యక్తికి 200 రోజుల పని దినములు కల్పించాలని రోజువారి కూలీ 600 ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రస్తుతం వేసవికాలంలో తీవ్ర ఎండలు ఉండటం వలన ఉపాధి పనికి వచ్చే కూలీలకు ఎండ దెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఈ ఉపాధి పని జరిగే ప్రదేశంలో పని దినములు పూర్తయ్యేదాకా ప్రజలకు టెంటు సౌకర్యంతో పాటుగా మంచినీటి సౌకర్యం ప్రతి గ్రామంలో ఒక ఏఎన్ఎం ఆశ వర్కర్ ను నిర్వహించి వడదెబ్బ గాయాలు తగిలిన వాటికి సంబంధిత ప్రథమ చికిత్స క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా



అధికారులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు, గుమ్మడి రాజు రాములు, ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలి పరివేక్షణ జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు దుంపేటి అరుణఅంబాల మమత ప్రభు లత, తూర్పాటి శ్రీను అన్న రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## భువనగిరిలో ధర్మబిక్షం గౌడ్ 13వ వర్ధంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో స్వతంత్ర సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ 13వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.గౌడ సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోని జయరాములు గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఏర్పాటు చేసి గీత కార్మికుల సమస్యల కోసం హక్కులు సాధించిన గొప్ప వ్యక్తి ధర్మబిక్షం గౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

### పవిత్రమైన రంజాన్ మాసంలో ఎంతో నియమ నిష్ఠలతో పాటించే ఉపవాస దీక్షలో భాగంగా ఈరోజు మార్తాండ నగరలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపల్ యాదవ్

శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ మార్చి 26 జనసముద్రం న్యూస్మార్తాండ నగరలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది.ఈ రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మనేపల్లి సాంబశివ రావు,ఎం.డి బషీరుద్దీన్,ఎం.డి గౌసుద్దీన్,ఎం.డి నజరుద్దీన్,ఎం.డి ఫిరోజ్,షేక్ చంద్ పాషా,సయ్యద్ నవాజ్ అలీ,రషీద్,ఎం.డి ఫాయిమ్, జానీ ,గోపాల్ నాయక్,ఎం.డి ఇబ్రహీం,గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## నిరు పేద కుటుంబాలను అదుకుంటున్న పెన్షనర్లు

### రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ తన పుట్టినరోజు బీద కుటుంబమునకు నిత్యావసర సరుకులు అందజేత

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:26 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సభ్యులు రిటైర్డ్ గేజిటెడ్ హెడ్మాస్టర్ వనం పులిరాజు తన 68వ పుట్టినరోజు సందర్బంగా అవ్వారు అనసూయ కు పిల్లలు లేరు వయస్సు 80 సం. బీదకుటుంబంనకు బియ్యం, నిత్యావసర సరుకు అందజేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మా పెన్షనర్స్ దేవరకొండ సంఘం వినూతన కార్యక్రమాల ద్వార సమాజ సంక్షేమ కార్యక్రమాలు మరియు పెన్షనర్స్ అవసరాలను తెలుసుకొని స్పందిస్తూ అవసరాలను తీరుస్తున్నారు అన్నారు మరియు నా పుట్టినరోజు సందర్బంగా బీద కుటుంబనకు సహాయం చేసే అవకాశం నాకు ఇచ్చినందుకు కార్యవర్గంనకు కృతజ్ఞతలు తెలిపినారు . కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ మా సంఘం మిత్రులు కరోనా సమయంలోను తరువాత కూడా ఇలాంటి ఈ కార్యక్రమముల ద్వార సమాజంపట్ల తమ బాధ్యతను గుర్తేరిగి సహాయం అందజేస్తున్నందులకు సంతోషం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, వనం బుచ్చయ్య, జంపాల యాదగిరి, మునిని వీరయ్య,లయన్స్ క్లబ్ దేవరకొండ మిత్ర అధ్యక్ష, కార్యదర్శులు లయన్ అంకం చంద్రమౌళి, లయన్స్ కూరెళ్ల కృష్ణాచారి తదితరులు పాలుగోన్నారు





## సీఐ మల్లయ్య దౌర్జన్య కాండను నిరసిస్తూ ఆర్ఓ కి వినతిపత్రం అందజేసిన టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, మార్చి 26, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,కారంపూడి.

మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు చప్పిడి రాము మీద జరిగిన సీఐ మల్లయ్య దౌర్జన్య కాండను గురించి నిరసిస్తూ మంగళవారం మాచర్ల టౌన్ నందు ఆర్ఓ కి అర్జీ ఇవ్వ జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. చప్పిడి రాము మీద చేసిన దౌర్జన్యకాండ కు మరియు పబ్లిక్ స్థలంలో సీఐ మల్లయ్య రివాల్వర్ తీసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. చప్పిడి రాము కుటుంబాన్ని బూతు పదాలతో దూషించారు సీఐ మల్లయ్య .. కారంపూడి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి చప్పుడు రాము ని బండబూతులు తిట్టి కొట్టిన సీఐ మల్లయ్య మీద తగు చర్య తీసుకోవాలని ఆర్ఓ కి అర్జీ ఇచ్చిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, కారంపూడి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు చప్పిడి రాము, మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్,మాచర్ల నియోజకవర్గ జనసేన అధ్యక్షులు బుస్సా రామాంజనేయులు, జనసేన మాచర్ల టౌన్ నాయకులు కొమెర లాల్ కృష్ణ ,పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ మరియు కారంపూడి టౌన్ జనసేన నాయకులు కృష్ణ,తిక్క కొండలు పాల్గొన్నారు.

# నందివాడ మండలంలో కొనసాగుతున్న టిడిపి జనసేన బిజెపి కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటన





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.26.తమిరిశ గ్రామంలో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇంటింటికి టిడిపి కార్యక్రమాలు నిర్వహించిన రాము గ్రామ పొలిమేర వద్ద రాముకు ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, ప్రజలు.ప్రజలు,కూటమి పార్టీల శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా గ్రామంలో పర్యటించిన రాము. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము.వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటు కుంటున్న గ్రామస్తులు.వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతూ, ఆత్మీయ పలకరింపుల మధ్య సాగుతున్న రాము పర్యటన. గ్రామ సెంటర్లో సై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసిన యువత.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, దావులూరి సురేంద్ర బాబు, గ్రామ టిడిపి నాయకులు తోట సాయి గంగరాజు ,తోట నాగరాజు,డాక్టర్ మాగంటి శ్రీనివాస్ ,మద్దాల కరుణాకర్ రావు,జీవరత్నం,తోట వెంకటేశ్వరరావు , కొల్లి పెద్దబాబు,కొల్లి చిన్నబాబు,నిమ్మగడ్డ వెంకట్రావు,బొప్పన సాయికృష్ణ,బొప్పన పెద్ద బుజ్జి , బుల్లినేని ప్రసాద్,కారే అర్జున్ రావు,యలవర్తి ప్రసాద్,టీడీపీ నాయకులు వాసే మురళి , చాట్రగడ్డ రవి ,సింగాల రాధాకృష్ణ ,కలపాల భద్రం, కొడాలి రామరాజు,ఆరేకపూడి రామశాస్త్రిలు,ఉప్పల వెంకటేశ్వరరావు,తిరుమలరెడ్డి ,మద్దాలి ఇసాక్ జగన్ ,%ఎ% నాగరాజు ,గోకవరపు సునీల్ కుమార్ ,అందుగుల్ల యేసువాదం ,ప్రభాకర్ రెడ్డి ,యార్లగడ్డ రవి ,కాగరాల సురేష్ ,రామకూరి సాల్మన్ ,తాతినేని మురళీ కృష్ణ ,యలమంచిలి సతీష్ , నాగరాజు,రాధాకృష్ణ ,గండేపూడి ప్రసాద్ ,గుజ్జుల మోజేష్ ,మసిముక్కు వేణుగోపాల్ ,మెరుగుమాల లక్ష్మణరావు ,ఇంటి పరిశుద్ధ రావు ,గుడిపూడి పరశురాం ,లక్ష్మణరావు,ఎరికిపాటి రత్న ప్రసాద్ ,రావూరి ఏడుకొండలు ,నంబూరి రాకేష్,గంటి సత్యనారాయణ,సింగవరపు ప్రభాకర్,నంబూరి రాకేష్ ,వీరవరపు వంశీకృష్ణ, కొల్లి రమ్య, సునీత,కర్రీ వెంకటగిరి ,కొక్కిలేటి సూరిబాబు,భీమవరపు శ్రీనివాసరావు,పెద్దిరెడ్డి శివరామ ప్రసాద్, రంజిత్, మసిముక్కు కృష్ణ,దుడ్ల ప్రదీప్, జనసేన పార్టీ గుడివాడ అధ్యక్షుడుమజ్జి శ్రీనివాసరావు , నాయకులు%% శ్రీనివాసరావు,కొదమల గంగాధర్ ,బుల్ల కింగ్,ఇమ్మిశెట్టి భాను బిజెపి నాయకులు వాసుపల్లి శ్రీనివాసరావు, త్రినాథ్, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచేందుకు కార్మికులతో ముఖాముఖీ





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చ్ 26పోలింగ్ రోజు యాజమాన్యం కార్మికులకు సెలవిచ్చి ఓటువేసే వాతావరణం కల్పించాలి..జ్యూట్ మిల్ కార్మికులకు ఓటింగుపై అవగాహన కల్పిస్తున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ఏలూరు, మార్చి,26: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎన్నికల అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మంగళవారం కొత్తూరు జ్యూట్ మిల్ కార్మికులతో ఏర్పాటు చేసిన ముఖాముఖీ కార్యక్రమంలో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరు ఓటు హక్కు వినియోగించుకునే దిశగా జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్ (సిస్టమటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉన్న కర్మాగారలలో పనిచేస్తున్న కార్మికులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహనా కల్పించడంతో పాటు, ఏథికల్ వోటింగుపై ప్రచారం చేస్తున్నామని అన్నారు. జిల్లాలో సుమారు 400 సంస్థలలో ముప్పై వేలమంది కార్మికులు పనిచేస్తున్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన కార్మిక ఓటర్లందరూ తమ ఓటుహక్కు వినియోగించుకునేలా వివిధ రూపాల్లో అవగాహన పరచడం జరుగుతుందన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం తమ కార్మికులు అందరు పోలింగులో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరుపున ఓటర్లలో చైతన్యం పెంచేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలు మేరకు స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామని అందులో బాగంగా ఇప్పటి వరకు 1756 పైగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వాల నుంచి వివిధ సేవలు హక్కుగా ఎలా కోరుకుంటామో అదే మాదిరిగా ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరు పాటించాలని దీనిలో భాగంగా ఓటును నగదుకు, బహుమతులకు అమ్ముకోవడం నేరమని ప్రతిఒక్కరు ఏథికల్ ఓటింగ్ జరిగే విధంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా పిర్యాదులు వుంటే సి విజిల్ యాప్ ద్వారా పిర్యాదు చేసే అవకాశం కల్పించబడిందన్నారు. సి విజిల్ ద్వారా అందే పిర్యాదులను 100 నిమిషాల లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా వాట్సాప్ మెసేజ్, ఫొటోలు ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సాప్ నెంబరుకు కూడా పంపవచ్చున్నారు. జిల్లాలో సజావుగా ప్రశాంతవాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సారథ్యంలో జరిగిందని అందుకే ప్రతి ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో ఓటుహక్కు వినియోగంపై డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో పెదపాడు ఎంపీడీఓ తేజరతన్, తాసిల్దార్ వి. భావన్నారాయణ, డెప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాథరావు, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ ఏ. శ్రీనివాస్, లేబర్ ఆఫీసర్ జే. గోపాల కృష్ణ, జ్యూట్ మిల్ హెచ్.ఆర్ మేనేజర్ సురేష్, విస్తరణ అధికారి సూర్యకుమార్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు





## వడ్డెర సాధికార సమితి సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన కొమెర, మంజుల

జనసముద్రంన్యూస్, మార్చి 26, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి మాచర్ల పట్టణంలో వడ్డెర సాధికార కమిటీలో వారికి మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ టిడిపి వడ్డెర సాధికార అధ్యక్షుడు మంజుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియమక పత్రాలు అందజేయడం జరిగింది.టిడిపి సీనియర్ నాయకులుబండారి శ్రీనివాసరావు,కొమెర అనంతరాములు,మంజుల అంజి,దేరంగుల చెన్నకేశవులు,ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు( కొట్టు), సాధికార సమితికమిటీ అధ్యక్షులుపీట్ల వెంకట్ దుర్గా కుమార్,దేరంగుల పెద్ద దాసరయ్య, దేవళ్ళ సదాశివరావు,బత్తుల భవాని శంకర్,నల్ల బోయిన రాజేష్,ఉప్పుతోళ్ల పిచ్చయ్య, దేరంగుల నాగేశ్వ రావు,బత్తుల వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి),వేముల రాఘవ,దేరంగుల ఏడు కొండలు చల్లా హరిబాబు,బత్తుల బ్రహ్మయ్య పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరికలు

జనసముద్రంన్యూస్, మార్చి 26, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.పట్టణంలోని అది నారాయణ కాలనీకి చెందిన 20 ఎస్టీ కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలో చేరడం జరిగింది. వారికి టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలుగుదేశం కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కోయ్యాలగూడెం మండలంలో నిజం గెలవాలి కార్యక్రమం

జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, మార్చి 26,ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం,కొయ్యలగూడెం మండలం, యర్రంపేట గ్రామానికి చెందిన చాంద్ర చిన్నకన్నయ్య చంద్రబాబు బాబు గారిని అక్రమ అరెస్ట్ తట్టుకోలేక మనస్తాపంతో మరణించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నేడు నారా భువనేశ్వరీ వారి స్వగృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా ఇవ్వటం జరిగింది.. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు,మొడియం.శ్రీనువాస్, పీతల సుజాత,మేఘలదేవి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఏలూరు - ప్రెస్ మీట్ ది.26-03-2024 (మంగళవారం) పొత్తు ధర్మాన్ని పాటిద్దాం

## ఉమ్మడి జనసేన టిడిపి బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి బడేటి చంటి గారినీ గెలిపిద్దాం- రెడ్డి అప్పలనాయుడు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చ్ 26రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏర్పడిన కూటమి పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కూటమి అభ్యర్థి ని గెలిపించాలని తెదేపా నాయకులకు, జనసేన శ్రేణులకు రెడ్డి అప్పల నాయుడు, కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పిలుపునిచ్చారు.. ఏలూరు పార్టీ కార్యాలయంలో ఈరోజు విలేకరుల సమావేశం నిర్వహించారు.. కూటమితో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని ఇరు పార్టీల నాయకులకు తెలిపారు.. తెదేపా జనసేన కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైకాపా సామాజిక మాధ్యమాలు వేదికగా చేస్తున్న కోవర్టు రాజకీయాలను వివరించారు.. అనంతరం రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను తొలగించేందుకు తెదేపా భాజపా జనసేన కూటమిగా ఏర్పడ్డాయని అన్నారు.. వైకాపా ప్రభుత్వ అంతమే మన లక్ష్యం కావాలని అన్నారు.. పోటీలో తాను ఉన్నట్లుగానే భావించి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి గెలుపునకు జన సైనికులు పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.. తెదేపా జనసేన పార్టీ మధ్య విభేదాలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, ఎవరు వాటిని నమ్మవద్దు అన్నారు.. తాను ఎల్లప్పుడూ జనసేన తెదేపా శ్రేణుల సహకారానికి కృతజ్ఞతతో ఉంటానని తెలియజేశారు.. కూటమి అభ్యర్థి బడేటి చంటి మాట్లాడుతూ రెడ్డి అప్పల నాయుడు త్వరలో తెలుగుదేశం నాయకుడు లోకేష్ బాబుతో మాట్లాడుతారని తెలిపారు.. ఏది ఏమైనప్పటికీ ఏలూరు నుంచి నియోజకవర్గంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలా ఉమ్మడి లక్ష్యం వైఎస్ఆర్సిపి పార్టీని గద్దె దించడమేనని స్పష్టం చేశారు.. నియోజకవర్గంలో ఇద్దరం కలిసి తిరిగి పార్టీని బలోపేతం చేస్తామని, అభ్యర్థి గెలుపు కోసం విశేషంగా కృషి చేస్తామని తెలిపారు.. గెలిచిన తరువాత



జనసేన తెలుగుదేశం పార్టీల కార్యకర్తలకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు.. నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం పార్టీల కూటమి అభ్యర్థి గెలుపు కోసం వీధి వీధి ఇంటికి తిరిగి ప్రతి ఓటరును కలిసి రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన బిజెపి యొక్క ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తామని తెలియజేశారు..ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్,జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, టిడిపి నగర అధ్యక్షులు పెద్ది బోయిన ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు చోడే వెంకటరత్నం, టౌన్ సెక్రటరీ రెడ్డి నాగరాజు,జనసేన నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు..

# సువిధ పోర్ట ల్ లో నమోదైన ధరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలి.. కలెక్టర్ వెల్లడి

## టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల అంశాలపై ఎన్నికల అధికారులతో సమావేశం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చ్ 26

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్. ఏలూరు,మార్చి,26:ఎన్నికల ప్రచారానికి సంబంధించి వివిధ అనుమతులకోసం సువిధ పోర్టల్ లో అందిన ధరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి అనుమతులు జారీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఎన్నికల అనుమతులను ప్రోసెస్ చేయడానికి సింగిల్ విండో విధానంగా భారత ఎన్నికల సంఘం ప్రారంభించిన సువిధ పోర్టల్ ద్వారా రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతి కోరుతూ చేసిన అభ్యర్థనలను క్షుణంగా పరిశీలించి ఎటువంటి జాప్యం లేకుండా అనుమతులు జారీ చేయాలన్నారు. ఆన్ లైన్లో స్వీకరించిన అనుమతి అభ్యర్థన ఎన్ కోర్ సిస్టమ్ ద్వారా ఆమోదం కోసం సంబంధిత అధికారి వివిధ విభాగాల నోడల్ అధికారులకు అందే అనుమతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు.ఎన్నికల నేపథ్యంలో ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా నగదు ,మద్యం, బహుమతులు వంటివి అక్రమ రవాణా కాకుండా



స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఏక్కడ అలసత్వానికి తావివ్వరాదన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు కూడా తనిఖీలను పరిశీలించాలన్నారు.

# చింతూరు సంత పాట గడువు తేదీ పెంచి మరో అవకాశం ఇవ్వాలని గౌరవ జిల్లా కలెక్టర్ కి వినతి

జన సముద్రం న్యూస్ చింతూరు మార్చి 26:వరద మినహాయింపు కూడా ఇవ్వలేదు అని పిర్యాదుగత 20 సంవత్సరాలనుండి ఆదివాసేతర నాయకుల చేతిలో చింతూరు సంత నడుస్తుందని పిర్యాదుచింతూరు సంతలో దళారుల వల్ల భారీ నష్టం చేకూరిందని ఆవేదన వ్యక్తం చేసిన సంత సభ్యులుభారీ నష్టం లో ఉన్నందున మరో అవకాశం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కి విన్నపం చేసిన సంత సభ్యులుఅల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు కలెక్టర్ కార్యలయం నందు చింతూరు సంత సభ్యులు సోడే సత్యవతి, బాయమ్మ కాంతమ్మ, మరియు రాములమ్మ లు చింతూరు సంత పాట లో నష్ట పోయినందున, గోదావరి వరధల మినహాయించి కూడా ఇవ్వలేదని, దళారుల వల్ల భారీ నష్టం చేకూరిందని సంత పాట ను ఎలక్షన్ కోడ్ ఉన్నందున గడువును పెంచి మరో అవకాశం ఇవ్వాలని గౌరవ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, జిల్లా కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి తక్షణమే సదరు వినతిని గౌరవ చింతూరు ఐటీడీఏ పివో కి ఫార్వార్డ్ చేసిన అనంతరం మా ఆదివాసీ మహిళా సంఘానికి తగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, అనంతరం ఆదివాసీ మహిళలు సోడే సత్యవతి, బాయమ్మ కాంతమ్మ, మరియు రాములమ్మ లు జిల్లా కలెక్టర్ కి ధన్యవాదములు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో సంత సభ్యులు సోడే సత్యవతి, మరియు రాములమ్మ లు మరియు ఆదివాసీ నాయకులు బాడిశ బిక్షం దొర, తుర్రం సుబ్బయ్య, సరియం బుచ్చయ్య, కరక శ్రీను, మరియు చూటూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకే కృషి చేస్తా

## గోకవరం జనసేన కన్వీనర్ ఉంగరాల మణిరత్నం

గోకవరం. జన సముద్రం న్యూస్ మార్చి.26 టిడిపి జనసేన పొత్తులో భాగంగా జగ్గంపేటలో ఏర్పడినటువంటి కారుమబ్బులు నాలుగు మండలాల్లో ఒక్కొక్కటిగా తొలగినాయి.పవన్ కళ్యాణ్ ఆశయాల కొరకు ప్రతి జనసైనికుడు కార్యసాధనలోకి దిగారు ఇందులో భాగంగా గోకవరం జనసేన మండల కన్వీనర్ ఉంగరాల మణిరత్నం టిడిపి జనసేన బిజెపి కూటమికి మద్దతు తెలుపడం జరిగింది. ఈయనతో పాటుగా గండేపల్లి మండల జనసేన కన్వీనర్ గోన శివరామకృష్ణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగ్గంపేట మాజీ శాసనసభ్యుల జ్యోతుల నెహ్రూను, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను కలవడం జరిగింది. జనసైనికులను హక్కున చేర్చుకున్న జ్యోతుల నెహ్రూ జ్యోతుల నవీన్. ఈ సందర్భంగా మణిరత్నం మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన అధికారంలోకి రావడం కోసం ఆవిర్భావం నుంచి ఎంతో శ్రమించామని, ఇప్పుడు అధికారం దిశగా పవన్ కళ్యాణ్ అడుగులు వేస్తున్నాడని ఆయన ఆశయాలు నెరవేరే రోజులు కళ్ళ ముందు ఉన్నాయని తెలిపారు. పొత్తులో భాగంగా చిన్న చిన్న మనస్పర్ధలు పక్కనపెట్టి పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకే ప్రతి జనసైనికుడు జీవిస్తాడని మణిరత్నం తెలిపారు. ఈ



కార్యక్రమంలో గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, యూనిట్ ఇన్చార్జి పిల్ల చంటిబాబు, గోకవరం టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్, మండల ఐటిఐపి ఛాంపియన్ బత్తుల సారంగదడు (యస్ బాబు), గోకవరం టిడిపి మండల మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకు మృతి

మునగాల జనసముద్రంన్యూస్ మార్చి 26 మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో భగత్ కాలేజి వద్ద మంగళవారం మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన తమ్మారపు రాంబాయమ్మ, వెంకట నరసయ్య ,తల్లి,కొడుకులు ఇద్దరు సూర్యాపేటలో ఫంక్షన్ కి వెళ్లి తిరిగి వస్తుండగా ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను బైకు ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న తల్లి,కొడుకు ఇద్దరు సంఘటన స్థలంలోనే మరణించడం జరిగిందని పోలీసులు తెలిపారు. మృత దేహాలను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.





# పురపాలక సంఘం వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 26మహబూబాబాద్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, ఏకగ్రీవ ఎన్నిక కావడం జరిగింది.ఒకటో వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి ప్రతిపాదించగా ఎస్. సోమయ్య కౌన్సిలర్ బలపరిచారు.ఈ ఎన్నికలో మహబూబాబాధ్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళ పల్లి రవీందర్ రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.





# నెహ్రూ నగర్ లో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 26, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు"బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమం మంగళవారంనెహ్రూనగర్ లోని 3వ వార్డులో జరిగినది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు ,79వ బూత్ ఇంచార్జ్ ఉప్పుతోళ్ళ పిచ్చయ్య,76వ బూత్ ఇంచార్జ్మూసిని రమేష్,యూనిట్ ఇంచార్జ్గడ్డం మల్లికార్జున,ఆలూరి అలేఖ్య,మైనార్టీ టౌన్ మైనార్టీ నాయకులు మస్తాన్ వలి,నారాయణరెడ్డి,ఉప్పుతోళ్ళ దుర్గారావు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు,యెనుముల కేశవ రెడ్డి,కొమెర శివ, టౌన్ మాజీ టియన్ టియుసి అధ్యక్షులు మంజుల అంజి,నియోజవర్గ తెలుగు యువతకోమటి వీరు,విద్యాధరణ మురళి,బిజెపి పట్టణ అధ్యక్షులు ఓర్సు క్రాంతి,జనసేన పార్టీ అధికార ప్రతినిధినక్షత్రపు ప్రసాదరావు,లాలా గౌడ,తెలుగుదేశం పార్టీ ఎక్స్ కౌన్సిలర్లుతెలుగుదేశం%ు%జనసేన%ు బిజెపి పార్టీల నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఓరల్ హెల్త్ డే ఉత్సవాలు

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,మార్చి:26తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు లో ప్రపంచ ఓరల్ హెల్త్ డే ఉత్సవాలు పురస్కరించుకుని జాతీయ ఓరల్ హెల్త్ ప్రోగ్రాంటఎన్ ఓ ఎహ్ పి ఊకమిషనర్ మరియు కుటుంబ సంక్షేమ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు 20-3-2024నుండి 20-4-2024 వరకు మాసోత్సవాలు నిర్వహణలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలోని ఈ కార్యక్రమము చేపట్టవలసిందిగా ఆదేశించారు దానిని అనుసరిస్తూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎం.దుర్గాదేవి ఆధ్వర్యంలో అనపర్తి ఏరియా ఆసుపత్రి దంత వైద్యురాలు డాక్టర్ సిహెచ్. ఎస్ భాగ్యలక్ష్మి మంగళవారం నాడు బిక్కవోలు సచివాలయం టు పరిధిలో గల ఎంపీపీ స్కూల్ సందర్శించి విద్యార్థుల దంత పరీక్షల నిర్వహించి, దంత క్షయనివారణ, దంతపరిరక్షణకు, దంతములు ఏవిధంగా శుభ్రంచేసుకోవలెను అనే అంశలపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎం దుర్గాదేవి మాట్లాడుతూ మండలంలోని మిగతా పాఠశాలల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇది ఈ కార్యక్రమం20-4-2024 వరకు జరుగునని ఈ కార్యక్రమం వల్ల పిల్లలకు పంటి శుభ్రత మీద అవగాహన కలుగుతుందని దీనివల్ల పిల్లలకు పళ్ళ సంబంధించిన సమస్యలు చాలా వరకు తగ్గుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆర్యవైశ్య చైర్మన్ కల్వ సుజాతను సన్మానించిన ఆకుతోట సౌజన్య చంద్రశేఖర్

వెల్దండ,మార్చ్,27(జనసముద్రం న్యూస్)

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ మంగళవారం హైదరాబాద్ నగరంలో కర్మన్ఘాట్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో జరిగిన సమావేశంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు ఆకుతోట సౌజన్య చంద్రశేఖర్ లు కల్వ సుజాతను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా ఆర్య వైశ్యులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు ఆకుతోట సౌజన్య చంద్రశేఖర్ అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కల్వ సుజాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తుందని అన్నారు. అందుకే వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఆర్యవైశ్య చైర్మన్ గా నియమిచ్చిందన్నారు. ఆర్యవైశ్యులు పేదలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అడిషనల్ డైరెక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి ని దరఖాస్తు అందజేసిన

## ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 26 గిరిజన సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై స్పెషల్ ఆఫీసర్ తో విచారణ చేపట్టాలి అవినీతి అక్రమ వసూళ్లకు పాల్పడుతు, డ్యూటీల పేరుతో ఉద్యోగులను ఇబ్బంది పెడుతు, ఎస్టీ కార్పొరేషన్, ట్రైకార్, ఈ ఎస్ ఎస్, స్కాలర్షిప్ ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సోమని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలి ఆశ్రమ పాఠశాలలో టీచింగ్, నాన్ టీచింగ్, ఏఎన్ఎం పోస్టులను అమ్ముకున్న మరియు అటెండర్ ను సొంత వెహికల్ డ్రైవర్ గా పెట్టుకున్న డిడి నీ వెంటనే సస్పెండ్ చేయాలి 26-03-2024 న అడిషనల్ డైరెక్టర్ హైదరాబాద్ కార్యాలయంలో సర్వేశ్వర్ రెడ్డి గారిని కలిసిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మహబూబాబాద్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై స్పెషల్ ఆఫీసర్ తో విచారణ చేపట్టాలని అక్రమ వసూళ్లకు పాల్పడి, అవినీతి అక్రమాలు చేస్తు డ్యూటీ ల పేరుతో ఉద్యోగస్తులను ఇబ్బంది పెడుతున్న సోమనిని వెంటనే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని, అదే విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారికి సహకరిస్తున్న డీడీని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో మాడ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన సోమని అవుట్ సోర్సింగ్ లో అటెండర్ ఉద్యోగం చేసుకుంటూ ఈరోజు గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం పైనే యజమాయిసి చేసి జిల్లా కార్యాలయాన్ని శాసించే విధంగా ఎదగడాన్ని అతనికి సహకరిస్తున్న డీడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ హాస్టల్ విద్యార్థులకు వచ్చే కాస్మెటిక్స్ మరియు పిల్లలకు వచ్చే ట్రంకు బాక్సులు, బూట్లు, నోట్ బుక్స్ లు, చద్దర్లు, పల్లాలు, గ్లాసులు మొదలైన వాటిని జిల్లా హెడ్ క్వార్టర్ నుండి ప్రతి ఆశ్రమ హాస్టళ్లకు తరలించే విషయంలో తనకు బినామీగా పనిచేస్తున్న ఒక్కటే వాహనాన్ని పిలిపించుకుని దానికి సంబంధిత ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు బిల్లులు పెట్టుకుని మరియు సంబంధిత హాస్టల్ వార్డెన్ దగ్గర కిరాయి డబ్బులు వసూలు చేసుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్, ట్రైకర్ లోన్లు, ఈ ఎస్ ఎస్ స్కీములు వంటి వాటిలలో సంబంధిత బెనిఫిషర్ల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ సంబంధించిన డబ్బులు ఎకౌంట్లో జమ కాగానే వారి వద్ద నుండి కూడా వసూళ్లకు పాల్పడుతున్నారు. టీచింగ్, నాన్ టీచింగ్, ఏఎన్ఎం అక్రమంగా అమ్ముకొని డబ్బులు వసూలు చేస్తున్నారు. గత సంవత్సరంలో సెలవు రోజులలో కూడా ఆశ్రమ హాస్టళ్లను తెరిచి హాస్టల్లో చౌరబడి మందు, విందు అనే కార్యక్రమంలో హాల్ చల్ చేశారు. కల్పన అనే ఏఎన్ఎం మహిళను ఒక యూనియన్ లో పని చేసినందుకుగాను ఆమెపై కక్ష సాధింపు చర్యలో భాగంగా ఆమె పోస్టును నాన్ లోకల్ ఇచ్చి విధులకు హాజరు కావట్లేదని నాన రకాలుగా ఇబ్బందులు పెట్టి రాత్రులు అని చూడకుండా కూడా ఫోన్లు చేసి ఇబ్బంది పెడుతున్నారు. ఆశ్రమ హాస్టల్లో వచ్చే డ్రెస్ మెటీరియల్ లను తమ ఇష్టానుసారంగా పర్సంటేజ్లు మాట్లాడుకుని వారి ఇంటికి డ్రెస్ మెటీరియల్ పంపించేయడం జరుగుతుంది. హాస్టళ్లకు సంబంధించిన నెలవారీ బిల్లులు చేయడానికి హాస్టల్ వార్డెన్ల దగ్గర 10% డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లా కార్యాలయం డిడి అటెండర్ ను తన సొంత వాహనానికి డ్రైవర్ గా వాడుకుంటూ అటెండర్ జీతం ఇచ్చుకుంటున్నాడు. వి ఎస్ లక్ష్మీపురం లో రైతులకు వచ్చిన 9:38 గుంటల భూమికి ఐటిడిఏ డిపార్ట్మెంట్ వారు 5, 73,000 రూపాయలు చెల్లిస్తే అట్టి భూమిని బెనిఫిషర్స్ కు చందకుండా మధ్యవర్తులు అనుభవించడంతో అట్టి భూములను బెనిఫిషర్స్ కు అప్పజెప్పకుండా మధ్యవర్తుల నుండి డబ్బులు తీసుకుని బెనిఫిషర్స్ పైనే కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ విధంగా దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా స్థాన చలనం లేకుండా ఓకే ఆఫీసులో అటెండర్ గా పని చేసుకుంటూ జిల్లా కార్యాలయం పైన యజమాయిసి చేసే విధంగా ఎదగడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అవినీతి అక్రమాలను ప్రక్షాళన చేసి స్పెషల్ ఆఫీసర్ తో విచారణ చేపట్టి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అటెండర్ సోమనీని వెంటనే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని అతనికి సహకరిస్తున్న ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న డిడి ని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు

# సుందరయ్య మెమోరియల్ గా జీనియస్ 4

## పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

## ఏప్రిల్ 20 వరకు ఎంట్రీలకు అవకాశం

## రు.10వేలకు పైగా నగదు బహుమతి




బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మార్చి 26 : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య మెమోరియల్ గా జీనియస్ 4 ను నిర్వహిస్తున్నట్లు పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మంగళవారం బోనకల్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ప్రోగ్రాం వివరాలను ప్రకటించారు. జీనియస్ 4 లో 6 భాగాలు 10 రౌండ్లు ఉంటాయి. 100 మార్కులకు జరిగే ఈ ట్యాలెంట్ ప్రోగ్రాంలో పాల్గొనదలచినవారు ఏప్రిల్ 20 లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలి. విద్యార్హత, వయసుతో సంబంధం లేకుండా జీనియస్ 4 లో పాల్గొనేందుకు తెలుగువారందరూ అర్హులే. 100 రూపాయల ఎంట్రీ ఫీజు, పేరు, ఊరు, ఫోటో, వాట్సాప్ నంబరు, ఎవరి ద్వారా ఎంట్రీ అవుతున్నారు అనే వివరాలతో 9866925937 కు వాట్సాప్ చేసుకోవడం ద్వారా ఎంట్రీ పొందాలి. ఎంట్రీ అయినవారికి కోడ్ నెంబరు ఇస్తారు. వీరందరినీ జీనియస్ 4 వాట్సాప్ గ్రూపులో జత చేసి ఎప్పటికపుడు వివరాలను తెలియజేస్తారు. జీనియస్ 4 కు సంబంధించిన ప్రశ్నలు-జబాబులతో పాటు ఇతర అన్ని విషయాలు ఓపెన్ బుక్ విధానంలో ఉంటాయి. వీటన్నింటినీ వీడియోల రూపంలో వాట్సాప్ గ్రూపు ద్వారా ముందుగానే అందజేస్తారు. 1. జీనియస్ లను వెలికి తీద్దాం 2. మానవసేవే మాధవసేవ 3. యూ ఆర్ ది రైటర్ 4. మనం మారగలం 5. యూ ఆర్ ది స్పీకర్ 6.పోరాడితే పోయేదేమీలేదు అజ్ఞానం తప్ప 7.తొందరపడకు సుందరవదనా 8.చిత్రం భళారే విచిత్రం 9.సినిమా చూపిస్త మామ 10. మీరైతే ఏం చేస్తారు? అనే 10 రౌండ్ల ద్వారా అభ్యర్థులు తమ ప్రతిభను నిరూపించుకోవాలి. నిబంధనలమేరకు టాప్ 10 గా నిలచినవారికి పల్లెప్రపంచం ఫౌండేషన్ తరపున అందించే రు.10వేలతో పాటు అభ్యర్థులు సేకరించి జమచేసే ఫండ్ కలిపిన మొత్తాన్ని వారి మార్కుల ఆధారంగా ప్రైజ్ మనీగా పంపిణీ చేస్తారు. ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం, చొప్పకట్లపాలెం గ్రామంలో జరిగే బహిరంగ సభలో ప్రైజ్ మనీతో పాటు అభినందనపత్రాలను అందిస్తారు. సుందరయ్య అభిమానుల ఆర్థిక, హార్థిక సహకారంతో జీనియస్ 4 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు పల్లెప్రపంచం ఫౌండేషన్ బాధ్యులు కొండేటి అప్పారావు (9492713201) కు కాల్ చేసి తెలుసుకోవచ్చు. ఈ పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయనపల్లి అంజయ్య, బాధ్యులు కొండేటి అప్పారావు, కొండేటి ప్రవీణ్, బోయనపల్లి సురేష్, రచ్చ మధు, మార్కపుడి బ్రహ్మంలు పాల్గొన్నారు.





## ఓబులవారిపల్లి మండల కో ఆప్షన్ నెంబర్ మౌలానా అన్నదానం

వై కోట/ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ మార్చి 26ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మండల కో ఆప్షన్ నెంబర్ కోట గ్రామస్తులు మౌలానా 26 -03-2024 మంగళవారం సదరు మండలంలోని అప్పారావు సర్కిల్ కాశి నగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు వృద్ధులకు దివ్యాంగులకు అద్భుత అన్నదానంగొప్ప మానవత్వం చాటుకున్న ఓబులవారిపల్లి మండల కో ఆప్షన్ నెంబర్ మౌలానా దాదాపు రెండు సంవత్సరాలుగా అత్యవసర సమయాలను గుర్తించి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు అద్భుత అన్నదానం జరిపించారు ఆనంద నిలయంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు శ్రీ ఓబులవారిపల్లి మండల కో ఆప్షన్ నెంబర్ మౌలానా గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు ఇలాగే వారు జీవితకాలమంతయు ఎన్నో సేవా కార్యక్రమాలు జరిపించాలని సేవా కార్యక్రమాల ద్వారా వారికి ఎన్నో రకాలుగా మంచి జరగాలని అల్లా వారికి ఎల్లవేళలా తోడుండాలని జీవనజ్యోతి ఆనందనిలే బృందం ప్రత్యేకంగా తెలిపారు

## రాష్ట్రమంత్రి, గోపాలపురం నియోజకవర్గ అభ్యర్థి తానేటి వనిత కామెంట్స్



(జనసముద్రం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి) గోపాలపురం,మార్చి 26 :దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్ వ్యవస్థను పేద ప్రజలకు వారి అవసరతలు గుర్తుతెరిగి వారి పనులు మానుకొని ఆఫీసు చుట్టూ తిరిగే పని లేకుండా క్రియేట్ చేసింది ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమం కూడా గడప గడపకూ అంది స్తూసేవ చేస్తుప్రజలందరూ వాలంటీర్లకు నీ రాజనాలు పలుకుతుంటే. టీడీపీ, జనసేన నాయకులు అది చూసి ఓర్వలేకపోతున్నారు. వాలంటీర్లపై లేనిపోని అసత్య ప్రచారాలుచేస్తున్నారుమహిళలను అక్రమ రవాణా చేస్తున్నారని.ఆడవాళ్లని అమ్మేస్తున్నారని కేంద్ర నిఘా వర్గాలు చెప్పాయని పవన్ కళ్యాణ్ అనడం హాస్యాస్పదం. వాలంటీర్లు చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందిస్తున్నారు.కోవిడ్ సమయంలో టీడీపీ వాళ్లందరూ ఇంట్లో దాక్కుంటే.. సేవలందించింది వాలంటీర్లు కాదా.? తెలుగుదేశం నాయకులు వాలంటీర్లను టెర్రరిస్టుల్లా పనిచేస్తున్నారని కామెంట్ చేయడం బాధాకరం.వాలంటీర్లు చేసే సేవ టీడీపీ నాయకులకు టెర్రరిజంలా కనిపిస్తుందా.? రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాలంటీర్లకు అందరికీ తెలుగుదేశం పార్టీ క్షమాపణలు చెప్పాలి, తమ వ్యాఖ్యలు వెనక్కితీసుకోవాలని రాష్ట్రమంత్రి, గోపాలపురం నియోజకవర్గ అభ్యర్థి తానేటి వనిత డిమాండ్ చేశారు

## టెట్ పరీక్ష ఫీజు పెంచడం నిరుద్యోగులకు భారం



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మార్చి 26 : టీచర్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుధ్యోగులకు టెట్ పరీక్ష ఫీజు ను భారీగా పెంచారు. గతంలో 400 రూపాయలు ఉన్న పరీక్ష ఫీజు 2000 ల వరకు పెంచడం వల్ల నిరుద్యోగుల పైన ఆర్థిక భారం పడుతుందని ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, బి ఆర్ ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్చార్జి తొగరు శివకృష్ణ విమర్శించారు

## తాళం వేసిన ఇంట్లో చోరీ... బంగారం, నగదు అపహరణ

జనసముద్రంన్యూస్, మార్చి 26, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.పట్టణంలోని స్థానిక నెహ్రూ నగర్ రెండో లైన్ లో నివాసం ఉంటున్న అన్నపురెడ్డి రవణమ్మ ఇంట్లో మంగళవారం సాయంత్రం సమయంలో చోరీ జరిగింది. రమణమ్మ పాత మాచర్లలోని బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసుకునేసరికి ఇంటి తాళం పగలగొట్టి వున్నది.చూసుకోగా ఇంట్లో ఉన్న 30 వేల రూపాయలు నగదు, చెవి దిద్దులు, గొలుసు అప హరణకు గురైనట్లుగా రమణమ్మ తెలిపింది. ఈ మేరకు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కొద్దిరోజుల క్రితం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో కూడా తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి నగదు బంగారు ఆభరణాలు దోచుకు వెళ్లారు పోలీసులు నిఘా పెంచి దొంగతనాలు జరక్కుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## పోలింగ్ కేంద్రలను సందర్శించిన ఎమ్మార్వో

జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం జన్నారం మండలంలోని బొమ్మెన, మహమాదాబాద్, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో మంగళవారం రోజున స్థానిక ఎమ్మార్వో రాజమనోహర్ రెడ్డి సందర్శించారు మౌలిక వసతులను పరిశీలించారు రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్లకు ఇలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తో పాటు ఆర్ ఐ భానుచందర్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంట చేలకు నీళ్లు ఇవ్వని కాంగ్రెస్ పార్టీ

### రైతుల కంట్ల కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ

### ఎండిన ప్రతి ఎకరానికి 25000 నష్టపరిహారం ఇవ్వాలి

### మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 26 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి మండల శాఖ ఆధ్వర్యంలో ఎండిన పొలాలనుపరిశీలిస్తూ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.... ప్రాజెక్టు నుండి నీరు ఇస్తామని చెప్పి పంటలు వేసుకున్నాక కాలువల ద్వారా నీరు ప్రభుత్వం ఇవ్వనందున ఎండిన పంటలకు ఎకరాకు 25000. రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని మాజీ ఎంపీపీ తుంగతుర్తి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు డిమాండ్ చేశారు మండలం లోని వెలుగుపల్లి గ్రామ శివారులో ఎండిన పంటపొలాలను పరిశీలించిన గత 10సం రాలలో ఏ ఒక్కనాడు కూడా ఒక గుంట పొలం ఎండకుండా కె సి ఆర్ కాపాడాడని అన్నారు.. నూత్నంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి. అబద్దపు వాగ్దనాలతో అధికారం పొందిరైతాం గాన్ని మోసం చేసిందని అన్నారు..2లక్షలు రుణ మాపి.. రైతు భరోసా.. క్వింటాల్ దాన్యానికి రూ 500 బోనస్ ఇవన్నీ ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి లో ప్రజలు. రైతంగం ఆందోళన లో ఉన్నారని అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కీ తగిన శాస్తి జరిగే విధంగా బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో....... బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్.. నాయకులు గొపగాని రమేష్. తడకమళ్ల రవి కుమార్.. మల్లెపాక రాములు.. మల్లేష్.. వెంకన్న.. రాములు.. శంకర్ నాయక్.. తదితరులు పాల్గొన్నారు

## మేకల ఎల్లమ్మ ను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్





జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి: 26 దేవరకొండ మండల కమలాపూర్ గ్రామపంచాయతీకి చెందిన మేకల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై బి.యన్.రెడ్డి లోని వెల్నెస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ వారిని పరామర్శించి, ఆమె ఆరోగ్య విషయాలని డాక్టర్లతో అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని కోరడం జరిగింది..అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, ముదిగొండ ఎంపీటీసీ మల్లెపల్లి జీవన్ రెడ్డి, టీపీసీసి సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ నర్ర బాలు తదితరులు ఉన్నారు.

## తండ్రికి తలకోరివి పెట్టిన బిడ్డ

### ప్రజల కోసం దొరలకు ఎదురు

### తిరిగిన ఉద్యమ నాయకుడు చినూరి వీరయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 26చినూరి వీరయ్య ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుభారీ ఎత్తున తన చివరి చితి మంట్టను చూడడానికి వచ్చిన జనంమహబూబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలో చినూరీ వీరయ్య చీనూరి వీరయ్య వయసు 75 చిన్నముప్పారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గానే ఉంటూ గ్రామం లో తాను గతం లో రజాకార్లు వదిలి వెళ్ళాక ఊర్లలో దొరల పెత్తనం గ్రామాలలో ఎక్కువ గా ఉండేది. అప్పుడు చీనూరి వీరయ్య ఒక ఉద్యమ కారుడు కమ్యునిస్టు భావాలతో గ్రామాలలో దొరలకు ఎదురు తిరిగిన వ్యక్తి చీనూరీ వీరయ్య, ప్రస్తుతం సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అప్పుడు దొరలకు ఎదురు తిరిగి ప్రజల కోసం పోరాడిన తానే చినూరి వీరయ్య ప్రజలు తన దగ్గరకు వచ్చి ఏ పని కావాలన్నా ఆనాటి కాలంలో దొరలు, పెత్తందారులు, భూస్వాములే, పాలించే టైంలో ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగా తాను ఒక యోధుడుగా ఒక గొప్ప ధైర్యశాలిగా ఎదురు తిరిగి ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోయినతువంట్టి వ్యక్తి చైనూరి వీరయ్య తాను కొంతకాలం దాకా అనారోగ్య రీత్యా ఇబ్బందులకు గురవుతూ కన్నుమూయడం జరిగింది. తనకి ఇద్దరు కూతుర్లు వివాహమై వారికి కూడా పిల్లలు కావడంతో తన తండ్రి కి పెద్ద బిడ్డగా దహన సంస్కారాలు చేసి కొడుకుగా కూడా నేనే అంటూ తన తండ్రికి తానే కొరివి పెట్టి దహన సంస్కారాలు చేయడం జరిగింది. తాను చనిపోయాడని మరణ వార్త మరువ లేక గ్రామ ప్రజలు కంట తడి పెట్టారు చీనూరి వీరయ్య చనిపోయాడని తెలియగానే తన చివరి చూపు చూడడానికి గ్రామంలో ఉన్న ప్రజలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, పెద్ద సంఖ్యలో రావడం జరిగింది. తనకు ఇద్దరి కూతుళ్ళు, కొడుకులు లేక పోవడం తో తన పెద్ద కూతురు చినూరి నాగలక్ష్మి తండ్రి కి తలకొరివి పెట్టడం తో గ్రామ ప్రజలను కంటతడి పెట్టారు.తానే దహన సంస్కారాలు దినకర్మ చేయడం జరుగుతుందని తెలియపరచడం జరిగింది.